ప్రయాణం నరకప్రాయం!

- ఐదేళ్లుగా సాగుతున్న కాటెపల్లి – రాయిపల్లి రోడ్డు పనులు
- కాటేపల్లి వద్ద పూర్తికాని వంతెన నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



కాటేపల్లి వద్ద కంకరతేలి అధ్వానంగా ఉన్న రోడ్డు

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి నుంచి రాయిపల్లి వరకు ఐదేళ్ల క్రితం చేపట్టిన రోడ్డు పనులు పూర్తి కావడం లేదు. కాటేపల్లి ప్రధాన రహదారి వెంట నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు సైతం కొన్నేళ్లుగా సాగుతుండడంతో ఈదారిలో ప్రయాణం నరకప్రాయంగా మారింది. మోత్కూర్ – రాయగిరి ప్రధా న రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా గత ప్రభుత్వం మండలంలోని కాటేపల్లి నుంచి రాయిపల్లి వరకు చేపట్టిన పనులను 2021 ప్రారంభించారు. పనులు చేపట్టి ఐదేళ్లు కావస్తున్న రోడ్డు పను లు పూర్తి కావడం లేదు. కాటేపల్లి నుంచి రాయిపల్లి వరకు సుమారు 5కిలోమీటర్ల ఉన్న ఈ రోడ్డు ఎక్కితే చాలు అంతా దుమ్మేలేస్తోంది. కా టేపల్లి శివారులో నిర్మిస్తున్న బ్రిడ్జిపై ఇంకా బీటీ రోడ్డు వేయాల్సి ఉంది. కాగా ఆ పనులు సాగడం లేదు. బ్రిడ్జి పనులు నిలిచిన ప్రాంతంలో రోడ్డు పై కంకర, డస్ట్ పేరుకుపోయింది. వాహనాలు వచ్చే సమయంతో దుమ్ము లేస్తుండడంతో ప్రజలు ఇ బ్బందులు పడుతున్నారు. పెద్ద వాహనాలు ముందు వెళ్తే దాని వెనక వస్తున్న ద్విచక్ర వాహనదా రుల కళ్లలో దుమ్ము పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో ఆ పనులు పూర్తికావడం లే దని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు త్వరితగతిన రో డ్డు పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



కాటేపల్లి నుంచి రాయిపల్లి వరకు చేపట్టిన రోడ్డు విస్తీర్ణ పనులు సుమారు ఐదు సంవత్సరాలుగా సాగుతున్నాయి. గుంతలు, కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది. ఆటోలు త్వరగా మరమ్మతులకు గురవుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.
– శనిగరం రఘుపతి,ఆటో డ్రైవర్, ముత్తిరెడ్డిగూడెం,

పనులు పూర్తి చేయాలి



ఏళ్లుగా రోడ్డు పనులు సాగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో చేపట్టిన పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు మేలు చేయాలని కోరుతున్నాం.
–యొల్లంల శ్రీధర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న కమిషనర్ సతీష్‌కుమార్

మోత్కూరు : వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, సిబ్బందితో మంచి నీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిని వృథా చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కరించాలన్నారు. మార్చి 31లోపు నూరు శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మేనేజర్ ప్రభాకర్, వార్డు ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



చౌటుప్పల్ : వాలీబాల్ టోర్నమెంట్ ట్రోఫీతో జట్టు సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : విజేత జట్టుకు షీల్డ్ అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మహాశివరాత్రిని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పెద్దిగారి విఘ్నేష్, పోలోజు అనిల్‌కుమార్, కొయ్యడ శేఖర్, గట్టు మొగులయ్య, కంచర్ల సాయిలు, బొలమోని శ్రీకాంత్, వర్కాల శ్రీకాంత్, రాజశేఖర్, శివ, గణేష్, వినయ్, సాయి, ప్రవీణ్, సందీప్, భాను, శ్రావణపాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. విజేతలకు నగదుతో పాటు షీల్డ్‌లను మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సుర్వి సత్యనారాయణ, బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో సుర్వి శివకుమార్, బొడిగె మల్లయ్య, బొమ్మగాని పరమేశ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, బొడిగె వెంకటేశ్, వాకిటి పద్మారెడ్డి, సుంకరి జంగయ్య, ఉడుతల యాదగిరి, యాదయ్య, చెక్క నర్సింహ, వంగాల కిషన్, బాలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శోభ

వలిగొండ : మండలంలోని వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ సాయి శోభ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించారు. వైద్య సిబ్బందికి పలు సూ చనలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి బర్డ్ ఫ్లూపై ప్రజలకు అవగాహన కల్పించారు. బర్డ్ ఫ్లూపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆమె వెంట మండల వైద్యాధికారి జ్యోతి, హెచ్ఐవో వెంకటరమణ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

వలిగొండ : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన మలుగ బిచ్చయ్యకు రూ.60 వేలు, సుంకోజు సుష్మకు రూ. 60 వేలు, గొల్ల పుష్ప కు రూ. 37 వేలు, మలుగ రి త్విక్ రూ. 23వేలు, కుక్కల శ్రీశైలంకు రూ.11,500ల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి మంజూరైన చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి నర్సింహ, పల్లెర్ల రాజు, రేగు శ్రీను, పల్లెర్ల సుధాకర్, ఈతాప నర్సింహ, రేగు సాయిలు, యార వెంకటేష్, బుంగమట్ల యాదగిరి, రాములు, కొకల శ్రీను, వెంకటేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్‌గా మల్లేష్ యాదవ్



మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్‌గా మండల కేంద్రానికి చెందిన సిర బోయిన మల్లేష్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

రాజాపేట : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని శ్రీ సత్యసాయి సేవా సంస్థ సేవాదల్ జిల్లా కన్వీనర్ విజయ్ అన్నారు. మండలంలోని నెమిల గ్రామంలో శ్రీ సత్యసాయి బాబా దేవాలయ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ నేర్చుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్లు రామచంద్రం, కృష్ణమూర్తి, సత్యనారాయణ, భక్తులు శ్రీను, ప్రవీణ్, వెంకటేశం, రాజు, శ్రీను, వెంకటేశం, రాజయ్య, సిద్దులు, ప్రేమ్ సాయి, చంద్రయ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. గురువారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సలిగంజి భిక్షపతి, పోలేపాక యాదయ్య, ఎల్లంకి మహేష్, కట్ల యాదగిరి, ఇంజమూరి హేమలత, బాల్ నర్సింహ, కాచపాక యాదగిరి, శ్రీనివాస్, సుగుణ, యుగంధర్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

భువనగిరిటౌన్ : బస్వాపూర్ ప్రాజెక్టు భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ అంబన్న, జిల్లా అధ్యక్షుడు కాశపాక మహేష్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాసాల నర్సింహ , అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించ లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కావాలి యాదయ్య, సహాయ కార్యదర్శి రాసాల బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కుకట్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మోత్కూరు : మండలంలోని పొలడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు ఎడ్ల పోచమ్మ, దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పల్లపు వెంకన్న మృతి చెందారు. ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం మృత దేహాలను సందర్శించి నివాళులర్పించారు. పోచమ్మ కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమాల్లో మోత్కూరు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్, యాదయ్య, అంతటి నర్సయ్య, లక్ష్మణాచారి ఉన్నారు.

వైభవంగా నల్ల వీరభద్రేశ్వరస్వామి రథ సేవ



భూదాన్‌పోచంపల్లి: రథ సేవలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి వారి రథోత్సవాన్ని గురువారం 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పు వాయిద్యాలతో పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నక్క శ్రీనివాస్, నక్క శివకుమార్‌ల సౌజన్యంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్‌కుమార్, ఉపాధ్యక్షుడు దొడ్డమోని సురేశ్, ప్రధానకార్యదర్శి వంగూరి వంగూరి సతీష్, సహాయకార్యదర్శి వంగూరి లింగస్వామి, వంగూరి శివ, దినేశ్, నవీన్, పుప్పాల రవి, వంగూరి క్రాంతికుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, కిరణ్, శ్రీకాంత్, రాము, విక్రమ్, రాజ్‌కుమార్, నరేశ్, బాలరాజు, అనిల్, విజయ్, శేఖర్, వంశీ, ప్రవీణ్, స్వామి, నిఖిల్, మహేందర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

రాజాపేట : మండలంలోని సింగారం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ బ్రంహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం ఉదయం ఆలయంలో గణపతి, రుద్రహోమాలు నిర్వహించారు. పెద్దపటం, సాయంత్రం ఎడ్లబండ్ల ఊరేగింపు, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వామివారి పల్లకీసేవ, రాత్రి ఒగ్గుకళాకారులచే స్వామివారి కథ వంటి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గుర్రాల నరేష్, కార్యదర్శి సింగరి పోచయ్య యాదవ్, ద్యాప నర్సింహులు ముదిరాజ్, రాంరెడ్డి, బోనాల కర్ణాకర్, కొమురయ్య యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి ప్రభోత్సవాన్ని నిర్వహించారు. నీర్నెముల శ్రీ గౌరీ సహిత చంద్రశేఖరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు బేతోజు సత్యనారాయణశాస్త్రి, ఆలయచైర్మెన్ చల్ల భిక్షం, ఆవుల నర్సింహ, చల్ల సత్యప్రకాష్, సుర్వి సతీష్, ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు లేగదూడలు



రెండు లేగ దూడలను చూపిస్తున్న కొత్త కృష్ణ

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని రాయిగిరికి చెందిన రైతు కొత్త కృష్ణకు చెందిన ఆవు గురువారం ఒకే ఈతలో రెండు లేగ దూడలకు జన్మనిచ్చింది. రెండు లేగ దూడలు ఆరోగ్యంగా ఉన్నాయని రైతు తెలిపాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు లేగ దూడలు చూసేందుకు ఆసక్తి చూపారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ మైసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి గురువారం మైసయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు సత్తి రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి,రమేష్,విష్ణు, సురేందర్, శేఖర్ రెడ్డి, ఎల్లయ్య, రఘుపతిరెడ్డి, యాస అంజిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

నల్లానే నయం !



నల్లా కంటే తక్కువ పోస్తున్న బోర్లు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన రైతు హనుమంతుల సత్తయ్య రెండు ఎకరాల్లో వరి సాగు చేశాడు. చెరువుల్లో నీరు లేకపోవడం, ఎండలు ముదరడంతో రెండు బోర్లలో నీటి మట్టం తగ్గి నల్లా కంటే చిన్నగా పోస్తున్నాయి. పొలాన్ని కాపాడుకునేందుకు బావి తోడిస్తున్నాడు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



రామన్నపేట : భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



చౌటుప్పల్ : కాశీ విశ్వేశ్వర స్వామి కల్యాణ వేడుకలో..



బీబీనగర్: భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న పురోహితులు



మోత్కూరు : స్వామి వారి పల్లకిని మోస్తూ అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ పార్వతీపరమేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. 1993–94 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాళ్లపాక మణికంఠ శివాచార్యుల అర్చకబృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల్లో ఆలయచైర్మన్ రాపోలు రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్రర వీందర్‌రెడ్డి, నాయకులు ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, మేక అశోక్‌రెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్ మాజీ సర్పంచ్‌లు , మాజీ ఎంపీటీలు, నాయకులు పాల్గొన్నారు.

అగ్నిగుండాల మహోత్సవం

మండలకేంద్రంలోని శ్రీ సదాశివాలయంలో గురువారం అగ్నిగుండాల మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మఠం శశిధర్, గోదాసు పృధ్వీరాజ్, కోట సుధాకర్ పాల్గొన్నారు.

శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయ వార్షిక ఉత్సవాలు కొనసాగుతు న్నా యి. ఉత్సవాల్లో భాగంగా గురువారం తెల వారు జామున అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల కృష్ణ–కుసుమ, ఉప్పల అశోక్‌కుమార్–పద్మ దంపతులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం తెల్లవారు జామున స్వామి వారి కల్యాణం, అగ్ని గుండాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని పూజారులు ఎం.ప్రదీప్‌శర్మ, ఎం.సందీప్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అగ్ని గుండాలు మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైళ్ల విజయనర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బుశిపాక లక్ష్మి, కేమిడి సైదులు, తండ సత్తయ్య, మెరుగు రాజశేఖర్, మడిగె భూమయ్య, మడిగె శేఖర్, కేమిడి మల్లేష్, శనిగోరి వెంకన్న, నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, యాదిరెడ్డి, లింగారెడ్డి, చెన్నారెడ్డి, రాంరెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, చైర్మన్ కృష్ణారెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



భువనగిరి : పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది



భూదాన్‌పోచంపల్లి : బందోబస్తు పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ, ఏసీపీ



చౌటుప్పల్ : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి



ఆలేరులో ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి : ఉమ్మడి వరంగల్ – నల్గొండ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం 209 మంది ఓటర్లు ఉండగా 204 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం సమీపంలో బీజేపీ ఆధ్వర్యంలో కౌంటర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరత, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఉన్నారు.

పోచంపల్లిలో 95.83 శాతం పోలింగ్

భూదాన్‌పోచంపల్లి : మండలంలో మొత్తం 48 మంది ఓటర్లు ఉండగా 46 మంది తమ ఓటు హక్కు ను వినియోగించుకొన్నారు. మండలంలో 95.83 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు తెలిపారు. కలెక్టర్ హనుమంతరావు మండల కేంద్రంల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపీ మధుసూధన్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని ప రిశీలించారు. వారి వెంట మున్సిపల్ కమీషనర్ అంజన్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి ఉన్నారు. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

వలిగొండ : మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 79 ఓట్లు ఉండగా 75 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారి ప్రదీప్ తెలిపారు. పోలింగు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, జిల్లా అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 18 ఓట్లకు 18 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాన్ని యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ సైదులు ఉన్నారు.

రామన్నపేట : మండలంలో మొత్తం 59ఓట్లకు 57ఓట్లు పోలయ్యాయి. పీఆర్‌టీయూ(టీఎస్), టీఎస్‌యూటీఎఫ్, తపస్ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పోలింగ్‌కేంద్రం సమీపంలో షామియానాలు ఏర్పాటు చేసుకుని తమ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు.

అడ్డగూడూరు : మండలంలో 18 ఓట్లకు 17 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నట్లు తహసీల్దార్ శేషగిరిరావు తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 46 ఓట్లు ఉండగా 43 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. యాదగిరిగుట్ట ఏసీపీ సైదులు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎస్. కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన 126 పోలింగ్ కేంద్రంలో 6 ఓట్లు ఉండగా ఆరుగురు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏఎస్పీ రాకేష్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు ఎస్ఐ శ్రీశైలం పరిశీలించారు.

రాజాపేట : మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 46 ఓట్లకు 46 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాన్ని ఏసీపీ రమేష్ పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ అనీల్ కుమార్, ఏఎస్ఐ ప్రకాష్ ఉన్నారు.

బొమ్మలరామారం(తుర్కపల్లి) : తుర్కపల్లి మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో 12 ఓట్లు పోలయ్యాయి. ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఎస్ఐ తక్యూద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో 70 మంది ఓటర్లకు 67 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 95.71 శాతం పోలింగ్ నమోదైందని ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆర్.సత్యనారాయణ తెలిపారు. పోలింగ్ కేంద్రాలను చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షించారు. తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, ఎస్ఐ నాగరాజు పరిశీలించారు.

చౌటుప్పల్ : మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 106మంది ఓటర్లకు 103మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, సీఐ మన్మథకుమార్ పరిశీలించారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. 50 ఓట్లకు 49ఓట్లు నమోదైనట్లు తహసీల్దార్ కృష్ణ, గ్రామ కార్యదర్శి శ్రీను తెలిపారు.

పోలింగ్ కేంద్రం సందర్శన

ఆలేరు రూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. 97 మంది ఓటర్లకు 93 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, ఆర్ఐ పూర్ణచందర్, స్వామి, కార్తీక్, తేజ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 26 ఓట్లకు 25 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు.

బీబీనగర్: మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 125 పోలింగ్ కేంద్రంలో 26ఓటకు 21మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీధర్, ఆర్డీఓ కృష్ణారెడ్డి పరిశీలించారు.

వైభవంగా లింగోద్భవ అభిషేకాలు

రామన్నపేట : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం అర్ధరాత్రి ఆలయాల్లో అత్యంత వైభవంగా లింగోద్భవ అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలు, వివిధరకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమాల్లో ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి, వనం సత్తయ్య, అర్చకులు బేతోజు సత్యనారాయణశాస్త్రి, మఠం శశిధర్, అప్పం రాములు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం

భువనగిరి: మహాశివరాత్రిని పురస్కరించుకుని పట్టణంలోని శివలయాల్లో గురువారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం, శ్రీ భవానీ రామలింగేశ్వరాలయం, శివాలయాల్లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోల్లూరి రాజు, మాజీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, దేవరకొండ నర్సింహా చారి, పంతులు నాగరాజు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు రాచకొండ, జనగాం, సర్వేల్, పుట్టపాక, గుజ్జ, గుడిమల్కాపురం, చిల్లాపురంలోని శివాలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సంస్థాన్ నారాయణపురంలోని శివాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగడి మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు కొరటికల్, రహీంఖాన్‌పేట, కూరెల్ల, కప్రాయపల్లిలోని శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలు గురువారం ముగిశాయి. కూరెల్లలో ఇరుకుల్ల లావణ్య–శ్రీనువాస్, రహీంఖాన్‌పేటలో పల్లెర్ల కల్యాణి–వెంకన్న ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల చైర్మన్లు మోతె పిచ్చిరెడ్డి, బూరుగు వెంకటేష్, మురారిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాటి రామచంద్రంకు నివాళి

చౌటుప్పల్ : బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతిని గురువారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, ఎంఏ.ఖయ్యూం, నల్ల నర్సింహ, శామకూర రాజయ్య, ఎస్‌కె.జానిబాబు, చెర్కు లింగస్వామి, బొడిగె బాలకృష్ణ, వర్కాల రాము, చింతల సాయిలు, ఊదరి నర్సింహ, ఎండీ చాంద్‌పాషా, ముత్యాల గణేష్, ఊదరి యాదయ్య, గోపి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.